# మాదిగలకు రిజర్వేషన్లు ఇవ్వాలి

- కులగణన చేసి దామాషా ప్రకారం కల్పించాలి
- ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించి మాదిగలకు న్యాయం చేయాలి
- మాదిగ జెఎసి వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి
- కొత్తగూడెంలో ఘనంగా మాదిగ ఆత్మీయ సమ్మేళనం



**కొత్తగూడెం, మార్చి16(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణ చేస్తామని ప్రకటించిన దృష్ట్యా గణన అనంతరం మాదిగల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేసి మాదిగలకు రిజ్వేషన్లు కల్పించాలని మాదిగ జెఎసి వ్యవస్థాపకులు, తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి డిమాండ్ చేశారు. శనివారం కొత్తగూడెం పట్టణంలోని ప్రకృతి ఆశ్రమంలో మాదిగల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య ఆతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పిడమర్తి రవి మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించి మాదిగలకు న్యాయం చేయాలని పోరాడుతున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిమాండ్ చేసిన విధంగా మాదిగలకు ఏడు శాతం కల్పిస్తే నష్టం జరుగుతుం దని చెప్పారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో మాదిగల జనాభా 12 శాతం ఉన్నారన్నారు.ఎస్సీ వర్గీకణపై సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి మాదిగ జెఎసి కార్యాచరణ తీసుకుంటుందని పిడమర్తి స్పష్టం చేశారు. ఈనెలలో రాష్ట్ర వ్యాప్తంగా ఆత్మీయ సమ్మేళనాలు పూర్తి చేసి ఈ నెల 30వ తేదిన సంగారెడ్డి మాదిగలతో బహిరంగ సభ నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తామని చెప్పారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ మాదిగల ఓట్లను కొల్లకొట్టెందుకి ఎస్సీ వర్గకరణ అంశాన్ని ఎత్తుకుం దని విమర్శించారు. వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన బిజెపి పదేళ్లుగా అధికారం చెలాయిస్తూ ఎన్నికల సమయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వర్గీకరణకు మద్దతు పలుకుతున్నరని ఎద్దేవా చేశారు. వర్గీకరణ బిల్లు ను పార్లమెంట్ లో ప్రవేశపెట్టి న్యాయం చెయ్యాల్సిన ప్రధాన మంత్రి వర్గీకరణ కు హామీ ఇవ్వట మేమిటని పిడమర్తి ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీని ఓడించాలని మాదిగలకు పిడమర్తి రవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ జెఎసి రాష్ట్ర కార్యదర్శి మోదుగు జోగారావు, సిద్దెల తిరుమలరావు, గద్దల.రమేష్,వెంకటరమణ, ఆదివాసీ సంఘం నాయకులు అరెం రామయ్య,వేల్పుల నరసింహారావు, సిద్దెల రవి,సంపత్,కే.శ్రీనివాస్, జాని ,ఉజ్జెవ్,రాజేష్, కొట్టే . శేసు,పోతురాజు నాగరాజు, గద్దలరమేష్, అదురి రవి, భీమ్ రాజు ,మోదుగు సుగుణ రావు, అదాం,చీకటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.








## "అమ్మా" ఆదర్శ పాఠశాల కమిటీల ఎన్నిక

**పరిశీలించిన 35వ వార్డు కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి**

**కొత్తగూడెం, మార్చి16(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 35 వార్డులోని ప్రభుత్వ ప్రైమరీ స్కూలు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సర్కారు బడులలో వసతులు కల్పించే బాధ్యత "అమ్మా" ఆదర్శ పాఠశాల కమిటీలను ఎన్నుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక వార్డు కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి పాల్గొని కమిటీనలను పర్యవేక్షించారు. అనంతరం ప్రైమరీ స్కూల్లో, ప్రభుత్వ ఉన్నత ఉన్నత పాఠశాలలో సమైక్య అధ్యక్షురాలు అయిన మునిగ సుజాతని ప్రకటించడం జరిగింది. "యు డైస్" డేటా ఆధారంగా గుర్తించిన పాఠశాలలో 35 వార్డులోని ప్రభుత్వ ప్రైమరీ స్కూల్, జీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఎన్నిక కావడం జరిగింది. ప్రతి తరగతి నుండి ముగ్గురు సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రధాన ఉపాధ్యాయుల, ఉపాధ్యాయురాలు శర్మ, నిరీక్షణ, ఉపాధ్యాయులు రామారావు, సత్యవాణి, రవీందర్, దేవిలాల్, ఊహ, భాస్కర్, ఉపయోగ వార్డు ఆర్పి రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## పదో తరగతి ఉన్నత శిఖరానికి పునాది..

**35వ వార్డు కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి**

**కొత్తగూడెం, మార్చి16(కెరటం ప్రతినిధి)**

పదో తరగతి ఉన్నత శిఖరానికి పునాది అని కొత్తగూడెం మున్సిపాలిటీ 35వ వార్డు కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి అన్నారు. 35 వార్డులోని కూలి లైన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని, విద్యార్థులకు వీడ్కోలు సమావేశంలో ముఖ్య అతిథిగా స్థానిక కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థిని, విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని బంగారు కోరారు. విద్యార్థిని విద్యార్థులకు పదో తరగతి భవిష్యత్తుకు పునాది అని తెలిపారు. ప్రభుత్వ స్కూల్లో పదో తరగత విద్యార్థుల పరీక్షలకు హాజరైన విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు పంపిణీ చేశారు. పదో తరగతి విద్యార్థినీ విద్యార్థులకు వీడ్కోలు సమావేశంలో శుభాశీస్సులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్యాణ శర్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం రామారావు, సత్యవాణి, ఊహ, రవీందర్, లాల్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



## యశోద ఫౌండేషన్ 'మస్తీ' ఆవిష్కరణ

**హైదరాబాద్, మార్చి 16, 2024:**

గ్రామీణ ప్రాంతాలలో నాణ్యమైన విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని పోలీస్ కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నిరుపేద చిన్నారుల జీవితాలలో మార్పే లక్ష్యంగా యశోద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'మస్తీ'ని బంజారాహిల్స్ లో రాష్ట్ర పోలీస్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ లో పోలీస్ కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి, ఎమర్జింగ్ టెక్నాలజీస్ డైరెక్టర్, ఐటీ, కమ్యూనికేషన్స్ డిపార్ట్‌మెంట్, తెలంగాణా స్టార్ట్ అప్ తెలంగాణ ఓఎస్డీ ఎల్ రమాదేవి శనివారం లాంచనంగా ప్రారంభించారు. ఎంఏఎస్‌టీఐ అనగా మ్యూజిక్, ఆర్ట్స్, సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్ (సంగీతం, కళలు, సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్) అని అర్థం. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా ఎఫ్టీసీసీఐ ప్రెసిడెంట్ మీలా జయదేవ్, ఫిక్కీ ఎఫ్ఎల్వో చైర్‌పర్సన్ రీతు షా, ఆడియో ఇంజనీర్ సాజిదా ఖాన్, సీసీఎంబీ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సోమదత్తా కారక్, బచ్‌పన్ బచావో ఆందోళన్‌కు లీగల్ కన్సల్టెంట్ శ్రీహర్షిత చడా, ఫుడ్4థాట్ సహ వ్యవస్థాపకుడు షెఫాలీ రావు హాజరయ్యారు.